క్లుప్తంగా

దర్వేశిపురంలో ఎస్పీ పూజలు



పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ రెమా రాజేశ్వరి

నల్లగొండ రూరల్: జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి శనివారం కనగల్ మండలం దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట డీఎస్పీ నర్సింహారెడ్డి, చండూర్ సీఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ నగేష్, తదితరులు ఉన్నారు.

నేడు పదాధికారుల సమావేశం

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు పార్టీ పదాధికారులు, మండల అధ్యక్షుల సమావేశం నిర్వహించబడునని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ రాష్ట్ర సహ ఇన్‌చార్జి అరవింద్ మీనన్ రానున్న ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని సిల్వర్ మూన్ హైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ అలుగుబెల్లి శ్యాంసుందర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్, నాగయ్య, ప్రభాకర్, మంజుల, సరోజినీ, సుమలత, సుస్మిత పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

చిట్యాల: కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న రైతు చట్టాలను నిరసిస్తూ నకిరేకల్, చిట్యాలలో ఈ నెల 26న నిర్వహించనున్న రైతుల ట్రాక్టర్ల ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, జిల్లా నాయకులు అర్రూరి శ్రీను కోరారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో శనివారం జరిగిన ఆ సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, బెలిజ మల్లయ్య, కందుల అనిత, కురుపటి లింగయ్య, రూపని రాములు, యాదయ్య, నర్సింహ పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

నాంపల్లి: జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రినిపాల్ రాంశెట్టి, ప్రిన్సిపాల్ మోహన్‌రావు, ఉత్సవాల సమితి అధ్యక్షుడు కర్నాటి శ్రీహరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

హైవే దిగ్బంధాన్ని జయప్రద్రం చేయాలి

నకిరేకల్: ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకోకుండా ప్రధానమంత్రి మోదీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ ఫిబ్రవరి 10న చేపట్టనున్న హైవే–65 దిగ్బంధన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో ఎస్ఎఫ్ గార్డెన్‌లో శనివారం సాయంత్రం జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ జిల్లా ముఖ్య కారకర్తల సమావశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకలు సోమన్న, బోడ సునీల్, నాగర్జున, జీడిమెట్ట రవీందర్, మేడి శంకర్, వంగురి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ



అల్పాహారం పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కేతేపల్లి: కేతేపల్లి జెడ్పీ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న 40 మంది పదో తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటీనియం వారి ఆధ్వర్యంలో శనివారం అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అల్పాహార దాత, క్లబ్ అధ్యక్షుడు మారిడి చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికారి కందాల వెంకట్‌రెడ్డి, డీసీ మెంబర్ కె.బుచ్చిరెడ్డి, కందాల ప్రేమనాథ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు వై.నర్సిరెడ్డి, గోవర్ధన, ఉమ, శ్రీలత, శ్రీనివాస్‌రెడ్డి, సహాయ మేరి, నాగమణి పాల్గొన్నారు.

ముగిసిన వైజ్ఞానిక సదస్సు

చండూరు: చండూరులోని గాంధీజీ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక సదస్సు శనివారం ముగిసింది. చివరి రోజు ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, చండూరు సీఐ అశోక్‌రెడ్డి సందర్శించారు. వీరివెంట ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ.రావు, కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, పి.వెంకట్‌రెడ్డి, ఎండీ.అజీజ్, శ్రీనివాస్‌రెడ్డి, ముక్కామల నరసింహ, శ్రీనివాస్, ఉన్నారు.

హైవే దాటాలంటేనే హడల్‌!

- ప్రమాదకరంగా పద్మానగర్ జంక్షన్
- నకిరేకల్ వెళ్లాలంటే భయం భయంగా రోడ్డు క్రాసింగ్ చేస్తున్న కాలనీవాసులు
- వేగ నియంత్రణ చర్యలు చేపట్టని సంబంధిత అధికారులు
- ప్రమాదాల బారిన పడుతున్న పాదచారులు



నకిరేకల్ శివారులో ప్రమాదకరంగా ఉన్న పద్మానగర్ జంక్షన్

నకిరేకల్: జాతీయ రహదారి–65 విస్తరణలో భాగంగా నకిరేకల్ పట్టణంలో 5 కిలోమీటర్ల పొడవునా నిర్మించిన బైపాస్‌లో గల పద్మానగర్ జంక్షన్ ప్రమాదకరంగా మారింది. ఇక్కడ ఎలాంటి సూచక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, వేగనియంత్రణ చర్యలు చేపట్టక పోవడంతో నకిరేకల్ నుంచి హైదరాబాద్ వైపునకు వాహనాలు వెళ్లే క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ జంక్షన్ వద్ద ఏడాదిన్నర కాలంలో ఇప్పటి వరకు ఐదుగురు ప్రాణాలు కూడా కోల్పోగా 40మందికి పైగా గాయాలపాలయ్యారు.

భయాందోళనలో కాలనీవాసులు

ప్రత్యేకించి పద్మానగర్ కాలనీవాసులు జాతీయ రహదారి కూడలి దాటి నకిరేకల్ పట్టణానికి రావాలంటే భయాందోళనకు గురవుతున్నారు. వందలాది వాహనాలతో నిత్యం అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి ప్రధాన కూడళ్లలో లైట్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదు. ఈ ప్రమాదకర జంక్షన్ వద్ద వేగంగా వచ్చే వావనాల స్పీడ్ తగ్గేలా పోలీసులు నివారణ చర్యలు చేపట్టాల్సి ఉన్న అలాంటిదేమీ చేయలేదు. కనీసం అండర్ పాసింగ్ సౌకర్యం కూడా లేదు. దీంతో హైవే దాటాల్సి వచ్చినప్పుడు కాలనీ వాసులు హడలిపోతున్నారు. లైట్లు లేకపోవడంతో ఎప్పుడు ఏమి జరగనుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జంక్షన్ వద్ద లైట్లు ఏర్పాటు చేయడంతోపాటు అండర్ పాస్ నిర్మిస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని స్థానికులు అంటున్నారు.

అండర్ పాస్ నిర్మించాలి



హైవే బైపాస్‌లో ఉన్న జంక్షన్ ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ అండర్‌పాస్ వంతెన నిర్మించాలి. ఈ జంక్షన్ వద్ద మా కాలనీ నుంచి నకిరేకల్‌కు వెళ్లాలన్నా.. నకిరేకల్ నుంచి రావాలన్నా రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి.

– చిట్టిప్రోలు యాదగిరి, పద్మానగర్, నకిరేకల్

అంతరాలు తొలగితేనే సమాజాభివృద్ధి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నల్లగొండ టౌన్: తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయినప్పుడే సమాజం అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం నల్లగొండ కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సమగ్ర అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. దళితబంధు పథకం ఒక వరంలాంటిందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు త్వరగా పూర్తిచేయాలి

- నల్లగొండ మున్సిపల్ కమిషనర్ రమణాచారి



అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో కొనసాగుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులు పరిశీలించి మాట్లాడారు. రోడ్డు వెంట ఉన్న మట్టి కుప్పలను వెంటనే తొలగించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాత బస్తీలో డ్రెయినేజీ నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు. బీట్ మార్కెట్‌లో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రజారోగ్య, మున్సిపల్ ఈఈలు సత్యనారాయణ, రాములు, డీఈలు అశోక్‌కుమార్, వెంకన్న, నరసింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, శివ, శంకర్ పాల్గొన్నారు.

ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత



మునుగోడు : ర్యాలీలో పాల్గొన్న బాలికలు, ఐసీడీఎస్ సిబ్బంది

నకిరేకల్: ఆడపిల్లల సంరక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలని నకిరేకల్ ఎంఈఓ నాగయ్య అన్నారు. మండలంలోని నోముల జెడ్పీ హైస్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన పాఠశాల స్థాయి ఆర్ట్ గ్యాలరీని ఆయన సందర్శించి పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆపాటశాల హెచ్‌ఎం అరుణారాణి, ఉపాధ్యాయులు సుందరి, ఎ.వెంకటయ్య, నారగోని లక్ష్మి, బి.వెంకటయ్య, పద్మ, గోపీనాథ్ పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని గుడివాడ, కాసనగోడు పాఠశాలల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో భేటీ బచావో–భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కేతేపల్లి మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి, ఎంఈఓ నాగయ్య, గుడివాడ సర్పంచ్ కట్ట శ్రవణ్, పాఠశాల హెచ్‌ఎం పద్మ పాల్గొన్నారు.

చండూరు: చండూరులో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కస్తూరిబాగాంధీ విద్యాలయం విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎం.శివేష, సుజాత, పాఠశాల ఎస్‌ఓ మంజుల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మునుగోడు: మునుగోడులో ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ కవిత, ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్లు రంగమ్మ, హెచ్‌ఎం ఎస్.యాదయ్య, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి ఎస్.సంధ్యారాణిపాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని అజ్జలాపురం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అజ్జలాపురంసర్పంచ్ దండెట్కర్ అనసూయఅంజయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యశోద, ప్రధానోపాధ్యాయురాలు మంజులత, ఏఎస్ఎం ఫహిమిన్, అంగన్‌వాడీ టీచర్ శోభారాణి, జయమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: మండలంలోని చిన్ననారాయణపురం ఎస్సీ బాలికల గురుకులంలో ప్రజ్వల ఎన్‌జీఓ సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఐసీడీఎస్ నకిరేకల్ సీడీపీఓ అశ్రఅంజూమ్, సర్పంచ్ కొత్త నర్సింహ, పాఠశాల ప్రిన్సిపాల్ రమ, సూపర్‌వైజర్‌లు సరిత, అంజమ్మ, సునీత, జ్యోతి ఉన్నారు.

శాలిగౌరారం: మండలకేంద్రంలోని కేజీబీవీలో శనివారం బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమలరాయునిగూడెం సర్పంచ్ గౌర వీరయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవాని, కేజీబీవీ ఎస్‌ఓ ఉమాదేవి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్: మండలంలోని పామనగుండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, హెచ్‌ఎం రాధిక, సువర్ణ ఉన్నారు.

ప్రభుత్వ స్కూళ్లను రక్షించుకోవాలి



బీరువా, డెస్క్ బెంచీలు అందజేస్తున్న దాత ఎన్‌ఆర్‌ఐ అరుణరేఖ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి

- జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి

నల్లగొండ రూరల్: ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులు, ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి అన్నారు. శనివారం నల్లగొండ మండలంలోని చెన్నుగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఎన్‌ఆర్‌ఐ అరుణరేఖ సమకూర్చిన రూ.50వేల విలువైన డెస్క్ బెంచీలు, బీరువాను డీఈఓ చేతుల మీదుగా పాఠశాల సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎన్‌ఆర్‌ఐ అరుణరేఖ ఆర్థికసాయం అందజేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బీద విద్యార్థులు చదువుతున్నారని వారిని ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత స్థాయిలో రాణించారని తెలిపారు. విద్యార్థులు దాతల చేయూతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల హెచ్‌ఎం అరుణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నల్లగొండ, తిప్పర్తి ఎంఈఓలు నర్సింహ, అరుంధతి, దోమలపల్లి హైస్కూల్ హెచ్‌ఎం ప్రమీల, గ్రామ సర్పంచ్, శ్రీలత జంగయ్యయాదవ్, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉరుమడ్ల పాఠశాల తనిఖీ

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల జెడ్పీహెచ్‌ఎస్‌ను శనివారం డీఈఓ భిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మనఊరు–మనబడి పనుల వివరాలు, పది వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు సామర్థ్యాలను, వివిధ పోస్టుల ఖాళీలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట హెచ్‌ఎం దేవపాల, ఉపాధ్యాయులు కోనేటి కృష్ణ, లతీఫ్ తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం




ఆర్థికసాయం అందజేస్తున్న పిల్లి రామరాజు యాదవ్

నల్లగొండ రూరల్: మృతుల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. శనివారం కనగల్ మండలం ఇరుగంటిపల్లిలో చిట్టిమల్ల లింగయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి రూ.10వేలు, అలాగే బుడుమార్లపల్లి గ్రామానికి చెందిన బొడ్డు అంజయ్య అనారోగ్యంతో మరణించగా మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో శివ, వెంకటేశం, వీరేష్, నర్సింహగౌడ్, సైదులు, సుధాకర్‌రెడ్డి, పాపిరెడ్డి, మారయ్య, వీరయ్య, జయంత్‌రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పార్వతమ్మ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్ మాట్లాడుతూ గ్రామంలో మురికి కాల్వల నిర్మాణాలు, సీసీ రోడ్లు వేయాలని, వీధుల్లో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మల్లమ్మకు వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అర్రూరీ శ్రీను, పంది నరేష్, దేశబోయిన నర్సింహ, ఎల్లంల బసవయ్య, అర్రూరి దుర్గయ్య, గడ్డం సత్తిరెడ్డి, గడ్డం నర్సిరెడ్డి, నాతి కిరణ్, అర్రూరి నర్సింహ ఉన్నారు.

రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలి



అవగాహన కల్పిస్తున్న పంకజ్‌మాల్

కేతేపల్లి: గ్రామాల్లో రైతులంతా కలిసి సంఘంగా ఏర్పడి ఆర్థికాభివృద్ధి సాధించాలని భీమారం సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం భీమారంలో రైతు ఉత్పత్తిదారులు సంఘాల ఏర్పాటు, ప్రమోషన్‌పై అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ పంకజ్‌మాల్, ఏఈఓ ఉమేష్, జి.వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

ధరణితో భూ సమస్యలు పరిష్కారం : ఆర్డీఓ

మర్రిగూడ: ధరణి పోర్టల్‌తో రైతుల భూసమస్యలు పూర్తిగా పరిష్కరించబడుతున్నాయని దేవరకొండ ఆర్డీఓ గోపిరాంనాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరణి వెబ్‌సైట్ ద్వారా ఎలాంటి అవకతవకలు లేకుండా భూసమస్యలకు పరిష్కారం లభించిందని, రైతులు ఖాతా నంబర్‌ను ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే పూర్తి వివరాలు వెలువస్తామన్నారు. భూనిర్వాసితులకు న్యాయపరంగా వచ్చే పరిహారం అందుతుందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, డీటీ తారకరామన్ ఉన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన దైద రవీందర్



రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవీందర్

నకిరేకల్: హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని టీపీసీసీ నేత దైద రవీందర్ శనివారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పుష్పగుచ్ఛంతో సత్కరించారు. వారి వెంట కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, నాయకులు ఆయా మండలాల నేతలు గాజుల సుకన్య, గార్లపాటి రవీందర్ రెడ్డి , కంపసాటి శ్రీనివాస్, మాద లింగస్వామి, అల్లీ అంజన్ కుమార్ మందడి వెంకట్‌రెడ్డి, పున్నం రమేష్, యూసఫ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల స్కాలర్‌షిప్ పెంచాలి

నల్లగొండ రూరల్: పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులల స్కాలర్‌షిప్ పెంచాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని హాస్టళ్లు, కాలేజీల్లో చదివే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ను రూ.20వేలకు పెంచాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిస్థాయిలో ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న చేపట్టే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు యాదగిరి, నరేష్, రామన్న, మల్లేష్, అజయ్, విజయ్, స్వామి, సంజయ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నాంపల్లి: నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండంలోని రేఖ్యతండా, రాజ్యతండా, ముష్టిపల్లి, బండాతిమ్మాపురం, సుంకిశాల, దేవత్‌పల్లి, నామానాయక్‌తండా, పస్నూర్, చల్లవానికుంట, తిరుమలగిరి, మలపురాజుపల్లి, తుంగపహాడ్, టీపీగౌరారం గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ఎల్‌బీ. శాస్త్రి, ఎంపీడీఓ శేషుకుమార్, నాయకులు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు, పోగుల వెంకట్‌రెడ్డి, ఇట్టెం వెంకట్‌రెడ్డి, శీలం జగన్‌మోహన్‌రెడ్డి, పస్నూర్ జెపాల్‌రెడ్డి, అభాస్‌బాబా, నడింపల్లి యాదయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే నెరవేర్చాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో రైతుల కోసం మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. రైతాంగానికి ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు సీతారాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్‌రెడ్డి, భీంపంగి జగ్జీవన్‌రాం, దుబ్బాక మల్లేష్‌యాదవ్, వేమిరెడ్డి భిక్షంరెడ్డి, వంగూరి శంకర్ పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

చిట్యాల: ఈ నెల 18న చిట్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన కంటి వెలుగు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ నాయకుడు పోకల దేవదాసుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చిట్యాల ఏఎంసీ చైర్మన్ ఆదిమల్లయ్యపై చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం చిట్యాల తహసీల్దార్ శ్రీనివాసులుకు పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పోకల అశోక్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ, ఏరసాని గోపాల్, కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, పోకల యేసురత్నం, ఎడ్ల మహాలింగంలు వినతి పత్రాన్ని అందజేశారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు ధర్నా చేశారు.

'చలో నాగర్‌కర్నూల్'ను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ: దళిత, గిరిజన, బహుజనులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 22న నాగర్ కర్నూల్‌లో జరిగే 'దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా యాత్ర'ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు, నల్లగొండ వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్ పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం ఆవరణలో దండోరా యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పుట్ట కోటయ్య, చర్లపల్లి గౌతం, సైదులు, ఇరిగి శంకర్, పగిళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

బీసీటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నకిరేకల్: బీసీ టీచర్స్ యూనియన్ (బీసీటీయూ) క్యాలెండర్‌ను శనివారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి మారుపాక నర్సయ్య, ప్రతినిధులు ప్రజ్ఞాపురం వెంకన్న, పాపని వెంకటరమణ, లగిశెట్టి శ్రీధర్, నాగదుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

చండూరు: పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చండూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు, బిల్ కలెక్టర్లు శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. 11 నెలల క్రితం పెరిగిన జీతం ఏరియస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ముగుదాల వెంకటేశం, కార్మికులు వెంకటమ్మ, నాగరాజు, సైదులు, రామచంద్రం, లింగస్వామి, బోడ రాము, ఎల్లమ్మ, కష్టయ్య, పెద్ద వెంకన్న, దానయ్య, చంద్రమ్మ ఎల్లమ్మ, ముత్తయ్య, అలివేలు, రవమ్మ పాల్గొన్నారు.

టీజీసీజీటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ఘనశ్యామ్

రామగిరి(నల్లగొండ): తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీజీటీఏ) నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుంకరి రాజారామ్, అధ్యాపకులు భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్, జి.యాదగిరి, సయ్యద్ మునీర్, చంద్రశేఖర్, తండు కృష్ణయ్య, మూల నవీన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, అంతటి శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి, వి.శ్రీనివాసులు, ఎస్.శ్రీనాథ్‌పటేల్, బాలస్వామి, సీతారామ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.